శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## బుచ్చి బైపాస్ రోడ్డుకి కౌన్సిల్ ఆమోదం



**బుచ్చి ఏప్రిల్ 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలో ముంబాయి రహదారిలో రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ దానికి తోడు ప్రమాదాలు జరుగుతున్న నేపద్యంలో బుచ్చిరెడ్డిపాళెంకి బైపాస్ రోడ్డు కావాలని నగరపాలక పంచాయితీ కౌన్సిలర్లు సమావేశంలో ఆమోదం తెలపడం జరిగింది. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని సోమవారం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా అద్యక్షతన జరిగిన సమావేశంలో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెజార్టీ కౌన్సిలర్లు బైపాస్‌రోడ్డు నిర్మాణం కోరకు ఆమోదం తెలుపుతు తీర్మానించారు. ఎట్టికేలకు బుచ్చి బైపాస్‌రోడ్డుకి కౌన్సిల్ ఆమోదం లభించినట్లు అయింది.

## రోడ్డు ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోండి
### :కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** నగరంలోని ప్రధాన రోడ్లను ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న దుకాణాలు, ఇతర నిర్మాణాలను స్వచ్ఛందంగా ఎవరికి వారే తొలగించుకోవాలని, లేదంటే పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో విస్తరణ పనుల్లో వాటిని తొలగించి వేస్తామని కమిషనర్ సూర్యతేజ సూచించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 28వ డివిజన్ జర్నలిస్టు కాలనీ, కేశవులు నగర్, వేదయపాలెం కూడలి, మహాత్మా గాంధీ నగర్ రోడ్డు తదితర ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జి.ఎన్.టి రోడ్డు, పొదలకూరు రోడ్డు, మినీ బైపాస్ రోడ్లలో కొన్ని ప్రాంతాలలో రోడ్లు కుదింపుకు గురై, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు అంతరాయంగా ఉన్న కొన్ని ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు మార్జిన్ ను పూర్తిగా వదిలేయాలని కమిషనర్ సూచించారు. జర్నలిస్టు కాలనీలోని ప్రజాపార్కులో అవసరమైన జిమ్ ఎక్విప్మెంట్ ను అతి త్వరలో అందజేస్తామని నిర్వాహకులకు కమిషనర్ తెలిపారు. పార్కు నిర్వహణ అత్యంత ఆదర్శనీయంగా ఉందని నిర్వాహకులను కమిషనర్ అభినందించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రజాపార్కులలో సందర్శకులకు అవసరమైన క్రీడా పరికరాలు, చిన్నారుల ఆట వస్తువులను ఏర్పాటు చేసి పచ్చదనంతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పర్యవేక్షిస్తామని కమిషనర్ తెలియజేశారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న డ్రైన్ కాలువల నిర్మాణం, ఇతర ఇంజనీరింగ్ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. జిఎన్టి రోడ్డు నుంచి మహాత్మా గాంధీ నగర్ రోడ్డులో పొదలకూరు రోడ్డు వరకు డివైడర్ను ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తామని కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధి చెక్కా సాయి సునీల్, నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఈ. ఈ. వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, హార్టికల్చర్ ప్రదీప్ కుమార్, శేషగిరిరావు, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా , వివిధ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హంసవాహనంపైన కోదండరాముడు



**బుచ్చి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కోదండరాముని ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు హంసవాహనోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారు కృష్ణావతారంలో హంసవాహనం పైన భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ నరేష్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులతో ముఖాముఖీ
### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు




**వెంకటాచలం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా వెంకటాచలం మండల కేంద్రంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ ప్రజమందిర్ లో విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉపారాష్ట్రపతి వెంకయ్య నాయుడు. విద్యార్థులకు జీవితంలో పాటించాల్సిన పలు సూచనలు సలహాలు ఇచ్చిన మాజీ ఉపారాష్ట్రపతి వెంకయ్యనాయుడు. పాటలు పద్యాల తో అల్లరించిన విద్యార్థినులకు నగదు తో ప్రోత్సహించి అభినందించి ఆశీర్వాదించిన ఎం వెంకయ్య నాయుడు.

## నడి రోడ్డులో ఈ గుంత.. అధికారులకు కనపడలేదా..?



**కోవూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని వీరాంజనేయ స్వామి దేవస్థానం సమీపంలో ప్రధాన రహదారి కాలువపై వేసి ఉన్న బండ రెండు రోజుల క్రితం భారీ లోడ్‌తో వస్తున్న ధాన్యం లోడ్ కారణంగా ధ్వంసమైంది. దీంతో రాత్రి వేళల్లో ఈ గుంత ద్విచక్ర వాహనచోదకులకు, పాదాచారులకు అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ గుంత పడి రెండు రోజులు కావస్తున్నా నిత్యం ఈ దారి గుండా వివిధ శాఖల అధికారులు పోతున్నారే తప్ప ఎవరూ కూడా ఈ గుంతకు మరమ్మతులు చేయాలనే ఆలోచన లేకపోవడం గమనార్హం. ఆదివారం రాత్రి విద్యుత్ సరఫరా లేని సమయంలో ఈ గుంతలో ద్విచక్ర వాహనం పడి తేలికపాటి గాయాలతో బయటపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నడిరోడ్డుపై ఏర్పడిన ఈ గుంతకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్ధ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 52.737 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 100, ఎన్ఎఫ్‌సికి 30, పెన్నా డెల్టాకు 30 , కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.802మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## జాప్యం లేకుండా ప్రజాసమస్యలు పరిష్కరించాలి
### - అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్
### - ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 583 అర్జీలు



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, డ్వామా పీడీ గంగాభవాని, డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 583 అర్జీలు :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 583 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 245, మున్సిపల్ శాఖకు సంబంధించి 39, సర్వేకు 51, పంచాయతీరాజ్ శాఖకు 43, పోలీస్ శాఖకు సంబంధించి 94 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## చక్కెర కర్మాగారం సమస్యకు పరిష్కారం



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** కోవూరు చక్కెర కర్మాగారం సమస్య పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చెప్పారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో చక్కెర కర్మాగారం రైతులు, కార్మికులు, షేర్ హోల్డర్లతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు, షుగర్ ఫ్యాక్టరీ భూములను ఏపిఐఐసికి అప్పగించి పరిశ్రమల ఏర్పాటు చేయడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన మొద్కలెన అంశాలపై ప్రాథమికంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కోవూరు చక్కెర కర్మాగారం సమస్య పరిష్కారంపై దృష్టిపెట్టిందని, రైతులు, కార్మికులు ఆలోచించి ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు. కార్మికులకు బకాయిలను చెల్లించేందుకు సీఎం ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి సుమారు 124 ఎకరాల భూములను ఏపిఐఐసికి అప్పగించి పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రత్యక్షంగా 10వేల ఉద్యోగాలు పరోక్షంగా, మరో 30వేల ఉద్యోగాలు మొత్తం సుమారు 40వేల వరకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ విషయమై రైతులు, కార్మికులు చర్చించుకుని తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు. కార్మికులు తమకు చెల్లించాల్సిన 24కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా చూడాలని విన్నవించారు. అలాగే తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి, కలెక్టర్ల కాన్ఫరెన్సులో ప్రత్యేకంగా సీఎంకు వివరించిన జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ కోవూరు చక్కెర కర్మాగారం విషయమై ఇటీవల తాను అసెంబ్లీలో ప్రస్తావించి సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అలాగే కలెక్టర్ల కాన్ఫరెన్సులో కలెక్టర్ ఈ విషయమై సీఎంకు వివరించగా, సానుకూలంగా స్పందించిన సీఎం కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలు చెల్లించేందుకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. అలాగే ఏపిఐఐసికి ఫ్యాక్టరీ భూములు అప్పగించి పరిశ్రమలు ఏర్పాటు చేయడం, పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి యువత భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఆమె వివరించారు. ఈ విషయమై రైతులు, కార్మికులతో ప్రాథమికంగా చర్చించామని, రైతులు, కార్మికులు తెలిపిన అభిప్రాయాల మేరకు మరోసారి సీఎంతో చర్చించి, సీఎంఆదేశాల మేరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె చెప్పారు. చక్కెర ఫ్యాక్టరీ విషయమై అందరికీ మంచి జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఆమెచెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ షుగర్ కేన్ జాన్ విక్టర్, రైతు సంఘాల నాయకులు శ్రీనివాసులు, శ్రీరాములు, సిఐటియు నాయకులు టివివి ప్రసాద్, షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షులు నారాయణ, షేర్ హోల్డర్లు, పలువురు రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

## కాకాణి పై తప్పుడు కేసులు కక్ష సాధింపు చర్య



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి పై రాజకీయ కక్షతోనే తప్పుడు కేసులు బలాయిస్తున్నారని వైఎస్ఆర్సిపి సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆనం విజయ్ కుమార్ రెడ్డి. వెంకటగిరి వైఎస్ఆర్సిపి ఇన్చార్జి రామ్ కుమార్ రెడ్డి, సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివిటి సంజీవయ్య, ఎమ్మెల్సీ మేరిక మురళి కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సోమవారం వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి పై ఇప్పటికే అనేక అక్రమ కేసులు బనయించారని ఆరోపించారు. కేవలం రాజకీయ వేధింపులు కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తప్పుడు కేసులు పరాయిస్తున్నారని తెలిపారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆయనపై కేసు బనాయించాలని తెలిసి నాలుగు రోజులు నెల్లూరులో ఉన్న పట్టించుకోని పోలీసులు ఆయన కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌కి వెళ్లిన తర్వాత నోటీసులు అంటించి హడావిడి ఎందుకు చేస్తున్నారు ఎవరికి అర్థం కాని పరిస్థితి అని ఆయన తెలిపారు. నిజంగా తప్పు చేసుంటే ఏదో ఒక రోజు శిక్ష అనుభవించక తప్పదని తెలిపారు. కేవలం కక్ష సాధింపులతోనే మా జిల్లాలో గౌరవమైన అధ్యక్ష స్థానంలో ఉన్న కాకాని గోవర్ధన్ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు ఎప్పుడు అండగా నిలుస్తారని తెలిపారు. వెంకటగిరి వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాకాని గోవర్ధన్ రెడ్డి ఇంట్లో శుభకార్యం ఉందని అందరికీ చెప్పే హైదరాబాదుకు వెళ్లడం జరిగిందని నెల్లూరులో ఉన్న రోజులు పోలీస్ స్టేషన్ నుంచి ఎవరిని రాని వాళ్లు ఆయన హైదరాబాద్ కి వెళ్ళగానే ఇంత హడావిడి ఎందుకు చేస్తున్నారో అర్థం కాలేదు అన్నారు. కేవలం ఖాతానికోవర్ధన్ రెడ్డి పై బురద జల్లే ప్రయత్నం తెలుగుదేశం ప్రభుత్వం చేస్తుందన్నారు. మైనింగ్ కేసులో అంటూ హడావిడి చేస్తున్న ప్రభుత్వం ఇప్పుడు జరిగే మైనింగ్ అక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చెప్పాలన్నారు. సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివీటి సంజీవయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టార్గెట్గా చేసుకొని అక్రమ కేసులు బనాయిస్తున్నారని అందులో భాగంగానే జిల్లా అధ్యక్షుడిపై తప్పుడు కేసులు బలాయించాలని తెలిపారు. ఎప్పుడో పెట్టిన కేసు మైనింగ్లో అక్రమాలు అని చెబుతున్న కూటమి ప్రభుత్వానికి ఆ మైనింగ్ ఫోర్స్ లేదన్న సంగతి తెలియదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు పెట్టిన కేసుకు ఇప్పుడు ఇంత హడావిడి ఎందుకని ఆయన కూటమి ప్రభుత్వాన్ని నీలతీశారు. ఎమ్మెల్సీ మెరికా మురళి మాట్లాడుతూ ఇవాళ వైసీపీ ప్రభుత్వం అధికారంలో లేకపోవచ్చు వైసీపీ పార్టీ ఓడిపోయి ఉండొచ్చు కానీ ఓడిపోయిన బలమైన నాయకుడిగా ఎదిగిన ఘనత ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఇలాంటి కక్ష సాధింపు తప్పుడు కేసులు పరాయించి వైసీపీ నాయకుల్ని భయపెట్టాలనుకుంటే అది వారి అవివేకమే అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఎలాంటి కక్షపూరిత కేసులు బరాయించిన ఎదుర్కొనేందుకు వైసిపి నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

## మైనర్ బాలిక అపహరణపై కేసు నమోదు
### - ఎస్సై ఇంద్రసేనారెడ్డి

**ఉదయగిరి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న పదహారేళ్ల బాలికకు మాయమాటలు చెప్పి ఉదయగిరి పరిసర ప్రాంతాలకు గన్నేపల్లి గ్రామ వాసి నప్పేర్ల ప్రదీప్ అనే వ్యక్తి బలవంతంగా తీసుకెళ్లినట్లు ఎస్సై ఇంద్రసేనారెడ్డి సోమవారం తెలిపారు. సేకరించిన వివరాల మేరకు.. బాలిక తల్లి మాట్లాడుతూ తాను ఇంట్లో లేని సమయంలో తన కుమార్తె స్పందనకు కల్లబొల్లి మాటలు చెప్పి కిడ్నాప్ చేసినట్లు తెలిపారు. ఇరువురిని పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. పూర్తి వివరాలు సేకరించి మంగళవారం విచారిస్తామన్నారు. ఈ మేరకు ప్రదీప్ మీద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మరి ఈ విషయంలో రాజకీయ ఒత్తిళ్లకు పోలీసులు లోనవుతారా అనేది సందేహం కలగక మానదు.

## మనుబోలుపాడులో తాగునీటి కష్టాలు

**దగదర్తి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** దగదర్తి మండల ప్రాంతంలోని మనుబోలుపాడు గ్రామంలో గ్రామ ప్రజలు తాగడానికి నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. నెల రోజుల నుంచి ఈ సమస్య ఉందని, తాగడానికి నీరు లేక పొలాల్లోకి పోయి తెచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని, నీరు తాగిన కొంత మందికి పడక జ్వరాలు, విరోచనాలు భారిన పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్‌కి చెప్పిన ప్రయోజనం లేకుండా పోయిందని మోటార్లు చెడిపోయాయని, మరమ్మతులు కోసం పంపించామని చెప్తున్నారు. నెల రోజులైనా చేయించకుండా మాట దాటేస్తున్నారని గ్రామ ప్రజలు చెప్తున్నారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి పోయేలా చూడమని చెప్తున్నారు.

## మూడిళ్లలో వరుస చోరీలు
### ❖ ఆందోళనలో ప్రజానీకం ❖ అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు



**కోవూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ఎక్కువ రోజులు తాళాలు వేస్తే చాలు ఆ ఇంట్లో చోరీ జరగాల్సిందే.. ప్రస్తుతం వేసవి కావడంతో విహార యాత్రలకు , ఇతర కార్యక్రమాలకు గానూ వేరే ఊరికి తాళాలు వేసి వెళ్లే వారి ఇళ్లే ఈ గుర్తు తెలియని దొంగలు లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. ఒకవైపు పోలీసులు ఎక్కువ రోజులు ఇంటికి తాళాలు వేసి వెళ్లే రోజుల్లో సమీప పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌ను తమ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని ఎన్నిసార్లు చెబుతున్నా ప్రజల్లో ఇసుమంతైనా స్పందన లేదు. ఫలితంగా తాళాలు వేసి ఇళ్లు మాత్రం దొంగల టార్గెట్‌కు బలవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం అర్థరాత్రి కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ వాగుమిట్టలోని ధాత్రి హోమ్స్‌లోని తోటకూర మధుసూదన్‌రావు, రామిరెడ్డి దయాకర్‌రెడ్డి ఇళ్లను దొంగలు టార్గెట్ చేశారు. ఈ రెండిళ్ల వారు హైదరాబాద్‌కు వెళ్లడంతో ఈ గుర్తు తెలియని దొంగలు ఆ ఇంటి తాళాలు పగలగొట్టి బెడ్‌రూమ్‌లో బీరువాలో ఉన్న వస్తువులను చిందరవందరగా పడవేశారు. తోటకూర మధుసూదన్ రావు ఇంట్లో కేవలం 15 వేలు మాత్రమే చోరీకి గురి కాగా.. రామిరెడ్డి దయాకర్‌రెడ్డి ఇంట్లో చిన్న చిన్న కమ్మలు చోరీకి గురైనట్లు పోలీసులకు బాధ్యులు సమాచారం ఇచ్చారు. అదేవిధంగా అదే సమయంలో శాంతినగర్‌లో నివాసం ఉంటున్న దేవిరెడ్డి సురేష్‌రెడ్డి ఇంట్లో కూడా గుర్తు తెలియని దొంగలు పడ్డారు. ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో బెడ్‌రూమ్‌లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న వస్తువులను తీశారే తప్ప లోపల ఉన్న బంగారు వస్తువులు ఒక్కటి కూడా చోరీకి గురి కాకపోవడం గమనార్హం. కేవలం సురేష్‌రెడ్డి పర్స్‌లోనూ, కుమారుడి జేబులో ఉన్న 20 వేలు నగదు మాత్ర చోరీకి గురైనట్లు ఈ మేరకు బాధితులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. బీరువాలో ఉన్న వివిధ రకాల వస్తువులను తీసుకువచ్చి ఇంటి బయట పడవేశారు. అందులో వెండి డాలర్లు, వెండి లాకెట్ ఉన్నా వాటిని మాత్రం ఈ దొంగలు తీసుకోకపోవడం గమనార్హం. మొత్తం మీద ఆదివారం జరిగిన ఈ మూడు చోరీలు ప్రజల్లో భయాందోళన కలిగిస్తున్నాయి. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ట్రైనీ డీఎస్పీ శివప్రియ, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు నిశిత పరిశీలన చేపట్టారు. ఈ నేపథ్యంలో క్లూస్ బృందం కూడా ఈ మూడు ప్రాంతాలకు వచ్చి వేలిముద్రలు సేకరించారు.



**పోలీసులకు సమాచారం ఇవ్వండి :** విహారయాత్రలకు గానీ, శుభకార్యాలకు గానీ ఇంటి నుంచి వేరే ప్రాంతాలకు వెళ్లే వారు తప్పనిసరిగా సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు తప్పక సమాచారం ఇవ్వాలని సంఘటనా స్థలాన్ని పరిశీలించిన కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా వారి మొబైల్‌లో ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం వలన వారింటిపై ప్రత్యేకమైన నిఘా కూడా ఉంటుందన్నారు. ప్రస్తుతం సాంకేతికత మరింత పెరిగిన నేపథ్యంలో ప్రజలు ఇటువంటి సౌకర్యాలను పూర్తిగా అవగాహన చేసుకుని దొంగతనాల నియంత్రకు సహకరించాలన్నారు.

## జలదంకి పిహెచ్‌సిలో అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఓ విచారణ



**జలదంకి,ఏప్రిల్7,ప్రభాతవార్త:**జలదంకి ప్రాదమికి ఆరోగ్యకేంద్రంలో సోమవారం జిల్లా అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఓ విచారణ చేపట్టారు. ఇటీవల వైద్యులు శ్రీనివాసులు,లక్ష్మీలపై భారతీ య జన తాయు వమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వద్దే శ్రీనా ద్రెడ్డి,బిజెపి మండలాధ్యక్షుడు ముడి కిషోర్‌రెడ్డి తదితరులు పలు ఆరోపణలు గుప్పించిన నేపద్యం లో అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ విచారించాడు .డ్యాక్టర్‌నుంచి మీరేమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నార అంటు సిబ్బందిని వాకబు చేసినట్లు తెలిసింది. గతంలో ఆరోగ్యకేంద్రంలో ఎల్‌టిగ పనిచేసిన రసూల్‌ను తనకు ఎదురైన ఇబ్బందులు జీతబ త్యాలు తదితరాలనుగూర్చి వివరంగ అడిగినట్టు సమాచారం.రికార్డులను పరిశీలించినట్టు తెలుస్తుంది.అయితే ఉదయంనుంచి రాత్రి వరకు సుదీర్ఘంగ విచారణ సాగడంతో ఏంజరుగుతుంది అన్న దానిపై స్థానికంగ ఉత్కంఠ నెలకొంది.ఈసందర్భంగ ఎవ్వరిని ఆసుపత్రిలోనికి అనుమతించకపోవడంతో పలు ఊహాగానాలు వినిపించడం గమనార్హం.ఎస్ఐ లతీఫున్నీష పిహెచ్‌సి పరిదిలో గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.

## ఇంటిపన్ను వసూలు లో చేతి వాటం

**బిట్రగుంట ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** బోగోలు మేజర్ పంచాయతీలోని పంచాయతీ కార్యదర్శి ఇంటి పన్ను చేతివాటం ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ కు కుమ్మరి వీరికి చెందిన దుగ్గిరాల రోజు మేరీ సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మా ఇంటి పన్ను బకాయి కొరకు గత నెల 15వ తేదీన 10 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా 2000 రూపాయలు చెల్లించాలని అయితే పంచాయతీ కార్యదర్శి 1423 రూపాయలకు రసీదు ఇచ్చారని ఇదేమని ప్రశ్నించిన సమాధానం లేకపోవడంతో తాను ఫిర్యాదు చేసినట్టు బాధితురాలు తెలిపారు.కాగా సోమవారం పంచాయతీ కార్యదర్శి అవినీతిపై పాలక మండల సభ్యులు వేరు వేరు ఫిర్యాదులు కూడా జిల్లా కలెక్టర్ కు అందించారు. దీనిపై విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని వాళ్ళ డిమాండ్ చేశారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వింజమూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** వింజమూరు పట్టణంలో టౌన్ వన్ ఫీడర్ కింద భంగ్లా సెంటర్ నుండి షఫీ హాస్పిటల్ వరకు నేడు మంగళవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ ఎస్‌కే నాగూర్ వలి తెలిపారు. హైవే రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా విద్యుత్ లైన్లు మార్పు వివిధ పనులు నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివే యాల్సిన పరిస్థితి ఉన్న నేపద్యంలో విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## ప్రత్యేక ఆధార్ కేంద్రం తనిఖీ : ఎంపీడీవో సుబ్బారావు



**కొడవలూరు, విడవలూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**మండలంలోని కమ్మ పాలెం సచివాలయంలో జరుగుతున్న ఆధార్ నమోదు కేంద్రాన్ని ఎంపీడీవో వెంకట సుబ్బారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆధార్ కేంద్రా నికి వచ్చిన గిరిజనులతో మాట్లాదారు. కోవూరు శాసనస భ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు ఐటిడిప సహకారంతో మూడు ఆధార్ నమోదు కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. గిరిజనులకు ఆధార్ కార్డులు ఉంటే ప్రభుత్వ సంక్షేమ పొందుతారని తెలిపారు. ఈ ఆధార్ నమోదు కేంద్రంలో వారం రోజులపాటు మండలంలో జరుగుతాయి ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనోహర్, ఐటిడిప సిబ్బంది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎంపీడీవో



**కొడవలూరు విడవలూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** మండల కేంద్రం పంచాయతీ కార్యాలయం ఆవరణంలో చలివేంద్రం ఎంపీడీవో వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో సర్పంచ్ ఎన్. కామాక్షి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు సచివాలయం వచ్చే ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేసామన్నారు. అనంతరం ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ముక్తార్ బాషా, ఎంపీటీసీ సభ్యులు ఎన్. ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి మురళి, సచివాలయం సిబ్బంది సుభాషిని, జి.సుభాషిని, కిషోర్, బాలకృష్ణ, శ్రీకాంత్, సుమతి, నక్క రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**ఆత్మకూరు, ఏప్రిల్7,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, సోమవారం పట్టణంలోని ఎరువులు, పురుగుమందులు, విత్తనాల డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వ్యవసాయ శాఖ సూచనలతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. ఎండాకాలం ముగిసే వరకు ప్రజలకు మజ్జిగ , మంచినీరు అందిస్తామని వారు తెలిపారు.

## ప్రజావేదికలో ప్రజా సమస్యలు పరిష్కారం : స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు,విడవలూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** మండలం ప్రజల కోసం ప్రజా వేదిక ప్రజా సమస్యల పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టడం, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రజా వేదిక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. మండల ప్రజలు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమ వారం జరిగిన ప్రజా వేదికలో 9 అర్జీలు పలు సమస్యలపై తహసిల్దార్ కు అందజేశారు. తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను పూర్తి స్థాయి లో పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ ఐ సునీల్ రెడ్డి, సూపర్నెంట్ రాంప్రసాద్, ఇరిగేషన్ ఏఈ సురేష్,ఏపిఎం కృష్ణవేణి, మండల విద్యాశాఖ అధి.కారిని వసంత కుమారి, వ్యవసాయ అధికారిని సిహెచ్. శ్రీలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్ నిర్మల, వీఆర్వోలు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడం ఎమ్మెల్యేకే సాధ్యం

**– రైతులు– ధాన్యం కొనుగోలు కృషి ఎమ్మెల్యేకే దక్కింది– 11,244 టన్నులు ధాన్యం రైతులు అమ్మకాలు**



**విడవలూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రైతన్నల భవిష్యత్తు బాగుండాలని ఆలోచనతో ప్రతి నిత్యం రైతుల పట్ల కష్టాలను తెలుసుకుంటూ అధికారులకు తెలియపరచి సమస్య పరిష్కారానికి కృషి మరువ లేనిదని విడవలూరు మండల రైతులు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా 75 వేల టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తే, ఒక్క విడవలూరు మండలంలో 11,244 టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. రైతులకు ధాన్యం కొనుగోలు చేసే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగవంతంగా ధాన్యం అమ్మకాలు చేసినట్లు రైతన్నలు తెలియజేశారు.నెల్లూరు నగరంలో ఆమె నివాసంలో రైతన్నలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు మాతూరు శ్రీనివాసులు రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, గుణపాటి వరద రెడ్డి, పోలిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, బద్వేల్ అశోక్ కుమార్ రెడ్డి, అలగాని పాడు సర్పంచ్ శీలు శేషయ్య, కొప్పర్తి హరినాథ్, మదపర్తి చంద్రమోహన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ

**వింజమూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో డీఎస్సీ అభ్యర్థులకు ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ కళాశాల బాలుర వసతి గృహ అధికారి పి.వెంగళరావు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ అధికారిణి వెంకటలక్ష్మమ్మ ఆదేశాల మేరకు టెట్‌లో ఉత్తీర్ణత సాధించిన బీసీ ఈడబ్ల్యూఎస్ కేటగిరి అభ్యర్థులు ఈనెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని వెంగళరావు తెలిపారు. దరఖాస్తుతో పాటు టెట్ అర్హత మార్కుల జాబితా ఆయదా, కుల ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు అందజేయాలని మరిన్ని వివరాలకు 9492926556 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

## మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు తప్పనిసరిగా మందుల వాడకంలో నిర్లక్ష్యం చూపకుండా క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని ఇనమడుగు ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ పరిధిలోని సచివాలయం–2 ప్రాంతంలో సోమవారం ఎఫ్ఈసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులకు, బాలింతలకు కూడా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆయన దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగుల ఇళ్లకు పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## మాత శిశు మరణాలను అరికట్టండి



**నెల్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త –వైద్యం :** మాతా శిశు మరణాలను అరికట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వంగల సుజాత అనాన్నరు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి సుజాత అధ్యక్షతన మాత శిశు మరణాల సబ్ కమిటీ సమీక్ష సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీని గుర్తించి త్వరితగతిన నమోదు చేయాలని, అన్ని రకాల పరీక్షలు తప్పనిసరిగా చేయాలని హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి సదరు గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఆటంకం లేకుండా సంపూర్ణ ఆరోగ్య రక్షణ కల్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవం జరిగే వరకు సంబంధిత ఆరోగ్య పర్యవేక్షకురాలుకు పూర్తి బాధ్యత అప్పగించాల్సిందిగా, పిల్లలకు తప్పనిసరిగా తల్లిపాలు ఇచ్చేలాగా, పుట్టిన పిల్లలందరికి 0 డోసులు, 24 గంటలలో ఇవ్వాలని, ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని పిల్లలకు రక్తహీనత లేకుండా ఐరన్ సిరప్, మాత్రలు తప్పనిసరిగా ఇచ్చేలాగా పర్యవేక్షించాల్సిందిగా వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు జరిగేలాగా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, అర్హులైన ప్రతి గర్భిణీ స్త్రీకి మరియు బాలింతకు జేఎస్‌వై, జేఎస్ఎస్‌కే పథకాలు క్రింద లబ్ది చేకూరేలాగా చూడాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆమె ఆదేశించారు. ఏ తల్లి, బిడ్డ కూడా రక్తహీనత వలన, సకాలంలో వైద్య సేవలు అందక మరణించినట్లు తమ దృష్టికి వస్తే సంబందిత వైద్య ఆరోగ్య సిబ్బందిపైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2025 ఏప్రిల్ 7వ తేదీ వరకు జరగనున్న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మాత శిశు శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తూ ర్యాలీ లు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ ఏడాది నినాదం ఆరోగ్య కరమైన ప్రారంభాలు– ఆశాజనకమైన భవిష్యత్తు నివారించదగిన తల్లి నవజాతా శిశు మరణాలను అంతం చేయటానికి, మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యం, శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రయత్నాలు వేగవంతం చేయటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సుజాత పిలుపునిచ్చారు. ఈ కమిటీ సమీక్ష సమావేశంలో డీసీహెచ్ఎస్ శేషారత్నం, గైనిక్‌హెచ్ఓడీ గీతలక్ష్మీ, జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ బెన్ హార్, డీఎల్ఏటీఓ షేక్ ఖాదర్ వలి, డీఐఓ ఏ.ఉమామహేశ్వరి, అసోసియేట్ ప్రొఫెసర్లు శోభారాణి, విజయలక్ష్మీ, స్వప్న, పీఓ(ఎఫ్‌పీసీ) పీఎల్ దయాకర్, డిప్యూటీ డీఎంహెచ్ఓలు పి.బ్రిజిత, డీపీఎంఓ ఎం.రమేష్, డెమో కే.కనకరత్నం, డీపీహెచ్ఎన్ఓ జి.మంజుల, ఏఎస్ఓ రమేష్, సంబంధిత వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులుకు ఉద్యోగ నియామక పత్రాలు



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** విభిన్న ప్రతిభావంతులకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2022 - 23 సంవత్సరంకు సంబంధించి జారీ చేయబడిన ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన విభిన్న ప్రతిభవంతులకు కలెక్టర్ నియామక పత్రాలను అందజేశారు. అంధులు, బధిరులు, శారీరక వైకల్య విభాగాల్లో లైబ్రరీ అసిస్టెంట్, టెక్నికల్ విభాగం నందు టైపిస్ట్, కామాటి, ఫిట్టర్ కూలి, పీహెచ్ వర్కర్ మొదలగు ఆరు పోస్టులకు ఎంపికైన దివ్యాంగులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సహాయ సంచాలకులు మహమ్మద్ అయూబ్ పాల్గొన్నారు.

## విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ ఆపండి : మాల ఐక్యవేదిక




**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** రాజ్యాంగ విరుద్ధమైన ఎస్.సి. వర్గీకరణను నిలుపుదల చేయాలని మాల ఐక్యవేదిక ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఎస్.సి వర్గీకరణ అనే విషయం ఆర్టికల్ 341 ను సవరించకుండా పార్లమెంట్లో చట్టం చేయకుండ రాష్ట్రంలో అమలు చేయ టం న్యాయబద్ధమైనది కాదు అనివారు తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు పెద్ద సంఖ్యలో మాల ఐక్యవేదిక సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు తప్పెట్లు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్.సి వర్గీకరణను తక్షణమే నిలుపుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు రాజ్యాంగ విరుద్ధమైన ఎస్.సి వర్గీకరణను వెంటనే నిలుపుదల చేయాలిఅని ఎస్.సి రిజర్వేషన్ శాతాన్ని పెరిగిన ఎస్.సి జనాభా ప్రకారం పెంచాలి. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి. మా హిందూ దేవాలయాల్లో అర్చకులుగా అన్నీ వర్గాలకు రిజర్వేన్లు కల్పించాలి. నెల్లూరు నందు అంబేద్కర్ పార్కుకు 20 ఎకరాలు కేటాయించాలి. కరెన్సీ నోట్పై అంబేద్కర్ బొమ్మను ముద్రించాలి. చంబన్, బుడగజంగం బొగస్ కులాలను ఎస్.సి జాబితా నుండి తొలగించాలి. అంతరం పెద్దసంఖ్యలో ఐక్యవేదిక సభ్యులు ర్యాలీగా వచ్చి కలెక్టర్ ఓ ఆనందుకు వినతి పత్రం సమర్పించారు.

## బిజెపి నూతన కార్యవర్గం ఏర్పాటు



**బుచ్చి ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం రూరల్ బిజెపి నూతన కార్యవర్గం ఏర్పాటు , సమావేశం సోమవారం మండలాధ్యక్షులు సిద్దన మనోహర్‌రెడ్డి అధ్యక్షతన పార్టీ కార్యలయంలోనిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పి.రాఘవరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ జి.వి కృష్ణారెడ్డి ,మాజీ మండలాధ్యక్షులు గండి రాఘురామయ్య వ్యవహరించారు. మండలంలోని పార్టీ క్రియాశీలక సభ్యులు,బూత్ కమీటి అధ్యక్షులు, పాల్గొని బుచ్చి రూరల్ నూతన కమీటిని మరియు వివిధ మోర్చల అధ్యక్షలను ఎన్నుకోవడం జరిగింది. నూతన కమీటిలో ఉపాధ్యాక్షులుగా వై .రోశిరెడ్డి, మోడెం నిరంజన్‌రెడ్డి, చీమల హరినారాయణ, పైడాల వెంకటేశ్వర్లురెడ్డి, బత్తల రమణయ్య, మాటూరు సుదాకర్‌రెడ్డిని ఎంపిక చేశారు. మండల ప్రధాన కార్యదర్శులుగా పెజ్జాయి కృష్ణారెడ్డి, అల్లం మస్తానయ్య, కార్యదర్శులుగా చింతపంటి శేఖరయ్య, జి. జుర్రాయిరెడ్డి,చీమల వెంకటరమణయ్య, సయ్యద్ ఖులుసుంబి, దేవళ్ళ వెంకటేశ్వర్లు, మచ్చా కోటేశ్వరరావు కోశాధికారిగా పర్వతరెడ్డి జనార్దన్‌రెడ్డిలను ఎంపిక చేశారు. వివిధ మోర్చాలు యువ మోర్చ అధ్యక్షులుగా కాకు .మధుసూదన్, కిసాన్‌మోర్చ అధ్యక్షులుగా నెల్లూరు సుబ్రమణ్యం, ఓబిసి మోర్చ అధ్యక్షులు గండి సుబ్రమణ్యం, దళితమోర్చ అధ్యక్షులు కట్టా ఏడుకొండలు, గిరిజన మోర్చ అధ్యక్షులుగా రాగి ప్రసాద్, మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా సయ్యద్ చాన్‌బాషా, ఎంపికైయ్యారు. డాక్టర్ సెల్ అధ్యక్షులుగా డాక్టర్ పి.వంశీదర్‌రెడ్డి, చేనేతసెల్ అధ్యక్షులుగా వంకా యువకుమార్ ఎంపికైయ్యారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు ,కార్యకర్తలు కొత్తగా ఎంపికైన అధ్యక్షులను శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా సహకరించాలి



**కోవూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ప్రస్తుతం ప్రభుత్వం గృహాలు నిర్మించు కుంటున్న లబ్దిదారులకు ప్రస్తుతం ఇస్తున్న నిధులను పెంచిన నేపథ్యంలో సంబంధిత లబ్దిదారులు నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు తమవంతుగా సహకరించాలని గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య అన్నారు. కోవూరు మండలం చెర్లో గాంధీ సంఘం నందలగుంట లేఅవుట్లలో సోమవారం ఆయన నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం బీసీ, ఎస్సీలకు రూ. 50 వేలు, ఎస్టీలకు 70 వేలు అదనంగా నిధులు పెంచిన నేపథ్యంలో ఆయా వర్గాలకు చెందిన లబ్దిదారులు నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా గృహ నిర్మాణ శాఖకు సహకరించాలన్నారు. అదేవిధంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కూడా ప్రజలకు మరింత అవగాహన కల్పించి సకాలంలో నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఈ పరిశీలనలో గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## ప్రజావేదిక కార్యక్రమానికి అధికారులు డుమ్మా



**ఉదయగిరి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** కేంద్రమైన ఉదయగిరిలో తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమానికి అధికారులు డుమ్మా, నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా ఉదయగిరి అధికారులు ప్రవర్తిస్తున్న తీరు అర్జీలు చేత పట్టుకొని పడిగాపులు కాస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధికారులను పలుమార్లు మందలించిన కూడా తమ విధివిధానాలు ఎలాంటి మార్పులు చేసుకోవడానికి వారికి ఇష్టం లేనట్లు ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. శిశు సంక్షేమ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులు, విద్యాశాఖ, ఉపాధి హామీ శాఖ అధికారులు, సంబంధించిన అధికారులు కార్యక్రమానికి గైర్హాజరవడంతో అర్జీలు పట్టుకొని వచ్చిన ప్రజలు తహశీల్దార్ కార్యాలయంలోని చెట్ల కింద పడి కాపులు కాస్తూ ఎదురుచూస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికి కలెక్టర్ ఆదేశాలను బేకాతరు చేస్తూ అధికారులు ప్రవర్తిస్తున్న తీరు ఉన్నతాధికారులకు సైతం విస్మయానికి గురి చేస్తుంది. పై అధికారులు స్పందించి ఈ నిర్లక్ష్యపు నీడను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన సమస్య తీరలేదు



**ఉదయగిరి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని తిరుమలాపురం పంచాయతీలో గల తిరుమలపురం గ్రామంలో 216/2 లో 87 సెంట్లు శనివారం కిష్ణయ్య పొలం ఉంది. అయితే దానిలో భిన్న భిన్నాలు రెండో భిన్నంలో రావాల్సింది ఒకటో భిన్నంలో వచ్చింది. రీ సర్వేలో అలానే వచ్చింది. ఆ బూమి మా పెద్దల నాటిదని మా వారసత్వం భూమిని అని శనివారం క్రిష్ణయ్య తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటో భిన్నం తొలగించి రెండో భిన్నం లో పేరు ఎక్కించమని సంవత్సరం రోజుల నుంచి కాలుఅరిగేలా తిరిగిన ఫలితం లేదని ఆయన వాపోయారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని నాకు న్యాయం చేకూర్చాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## తహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం



**విడవలూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** స్థానిక తహసిల్దార్ కార్యాలయంకు వచ్చే మండల ప్రజలు త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సోమవారం తహసీల్దార్ కె.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందువలన ప్రజలకోసం చలివేంద్రం ఏర్పాటు ప్రజలు చలివేంద్రాన్ని ఉపయోగించుకుని దాహం తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సాయి చంద్, ఆర్ ఐ అబ్దుల్ సలాం, సీనియర్ అసిస్టెంట్ సుధీర్, ఏ ఎస్ ఓ శ్రీనివాసులు, వీఆర్వోలు దుర్గాప్రసాద్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టికోసం కష్టించిన కార్యకర్తల బాగుకోసం సభ్యత్వ నమోదు



**జలదంకి,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:**తెలుగుదేశంపార్టి కోసం అహర్నిశలు కష్టించి పార్టి జండాను తమ బుజస్క ందాలపై మోసిన కార్యకర్తల శ్రేయస్సు కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టాడని మండల టిడిపి కన్వీనర్ పులిగుంట మధు మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్డులను బూత్‌కమిటి భాద్యులకు అందజేశారు.ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ఆదేశాలమేరకు చేపటన్టి పంపిణి కార్యక్రమంలో నియోజకవర్గ కార్యాలయ సిబ్బందితో పాటు మండలంలోని ముఖ్యనాయకులు హాజరుకాగ మధుమోహన్‌రెడ్డి పార్టీ కార్యకర్తలకోసం తీసుకుంటున్న చర్యలనుగూర్చి వివరించాడు.కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన సమర్దపాలనతో వేనోళ్ళ కొనియాడబడుతున్నాడని అన్నాడు.ప్రజా సంక్షేమంతోపాటు రాజదాని అమరావతి శరవేగంగ నిర్మితమౌతుందని వివరించారు.మహిళా రక్షణకోసం ప్రత్యేక చర్యలు,వృద్దిరేటులో దేశంలోనే రెండవస్థానంలోకి దూసుకుపోవడం చంద్రబాబునాయుడు అపార అనుభవానికి నిదర్శనంగ చెప్పవచ్చన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు వంటేరు జయ చంద్రారెడ్డి,పూనూరు భాస్కర్‌రెడ్డి,కరియావుల అప్పలనాయుడు,కంచర్ల వినోద్,వున్నం రవి,మద్దూరి శ్రీని వాసుల రెడ్డి,నక్కా మధవరావు.వింతా సుబ్బారెడ్డి,ఏగూరి రఘు,జాజుల శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతుల వి ఆదాయం లేని బ్రతుకులు

**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ఎకరానికి మూడు వేల రూపాయలు ఆర్థిక ప్రోత్సాహం అందించాలని నెల్లూరు పౌర సరఫరాల సంస్థ ఏడీఎంకు బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు నెల్లూరు జిల్లా వ్యవసాయ రంగం.50 శాతం కు పైగా కౌలు రైతులు మీదే ఆధార పడి ఉంది. ఒక ఎకరాకు సుమారు 20000 భూమి హక్కుదారుడికి చెల్లించాలి. ఈ సీజన్లో వ్యవసాయ ఖర్చులు పెరిగి ఎకరాకు 35000 రూపాయలు పెట్టుబడి పెట్టారు. సీజన్ లో వచ్చిన మార్పులు మబ్బులు వాతావరణం వర్షపు చినుకులు రైతులకు కలిసి రాలేదు. పంటల దిగుబడి తగ్గింది. జిల్లాలో 50 శాతం బి పి టి రకాన్ని రైతులు పండించారు. బీపీటీకి తగిన ధర లభించలేదు. ఈ వ్యవసాయ సీజన్లో కౌలు రైతులకు ఆదాయం లేకుండా వ్యవసాయ సాగు జరిగింది. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి. నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రులుగా ఉన్నప్పుడు రైతులు నష్టపోతున్నప్పుడు పుట్టిక ॰500 రూపాయలు బోనస్ ప్రకటించి ఆదుకున్నారు. ఈ సీజన్లో 36 వేల మంది కౌలు రైతులు నష్టపోయి వ్యవసాయం చేశారు. వారికి ఆర్థిక ప్రోత్సహించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రమేష్ డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లాలో వాగులు పోరంబోకులు ప్రభుత్వ భూములలో లక్ష ఎకరాలలో వరి సాగు చేశారు. వీళ్లను వ్యవసాయ శాఖ గుర్తించలేదు. వీరు మద్దతు ధర లేకుండానే ధాన్యాన్ని విక్రయించుకున్నారు. అనాధీన భూములలో వరి సాగు చేసిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టి పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి. ఓ.సుధాకర్. అల్లి రవి కుమార్ యాదవ్. పల్నాటి సూర్యనారాయణ. పి. ఆదినారాయణ. సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం కావలి శివాలయంలో ప్రసాదం పంపిణి నూతన ఈఓ అరవ రాధాకృష్ణ



**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కావలి శివాలయంలో ప్రతి సోమవారం ఉదయం ప్రసాదం పంపిణి కార్యక్రమం జరుగుతుందని నూతన ఈఓ అరవ రాధాకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన ప్రసాదాన్ని భక్తులకు అందచేశారు. కావలి పట్టణంలోని శివాల యం, విష్ణాలయం, కలుగోళశాంభవి ఆలయా లకు నూతన ఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఆయన ప్రసాదం పంపిణి చేశారు. ఇక నుంచి ప్రతి సోమవారం ఉదయం భక్తులకు ప్రసాదవితరణ ఉంటుందని తెలిపారు. శివపార్వతులను దర్శించి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో చలివేంద్ర ఏర్పాటు



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** కలెక్టర్ కార్యాల యంలోని డిఆర్డిఏ కార్యాలయం వద్ద సోమవారం కలెక్టర్ ఓ ఆనంద్ చలివేంద్రం ప్రారంభించారు. డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు కుమారి ఆధ్వర్యంలో ఈ చలివేంద్ర ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివేసవికాలంలో ప్రజలకు దాహం అవసరం అయితుందని ప్రజలు వేసవి నుంచి తట్టుకునేందుకు తగినంత నీరు శరీరంలో ఉండాలన్నారు. రోజుకు మూడు నాలుగు లీటర్ల వరకు మనిషి తీసుకుంటే వేసవి తాపం నుంచి రక్షణ పొందవచ్చు అని నిపుణులు తెలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించండి



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 7,ప్రభాతవార్త** వ్యర్థాల అనర్థాలను తెలుసుకుని మన ఇంటిలో, పని ప్రదేశంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తొలగించుకోకపోతే తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పాటు పర్యావరణానికి హాని కలిగిస్తాయని జిల్లా రెవెన్యు అధికారి జె ఉదయ భాస్కర్ రావు సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఇ వ్యర్థాలు తొలగింపుపై ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ వెంకట రమణతో కలిసి డిఆర్ ఓ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ, ఇవ్యర్థాలు సీసం, పాదరసం, కాడ్మియం,ఆర్సెనిక్ వంటి ప్రమాదకర పదార్థాలనుకలిగి ఉంటాయని , వీటిని పీల్చడం, తీసుకోవడం లేదా చర్మాన్ని తాకడం ద్వారా మానవ శరీరంలోకి ప్రవేశిస్తాయన్నారు . సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందడంతో, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఈవేస్ట్) పర్యావరణానికి పెద్ద సవాలుగా మారాయని , మొబైల్ ఫోన్లు, ల్యాప్టాప్‌లు, టెలివిజన్‌లు, బ్యాటరీలతో సహా మిలియన్ల కొద్దీ పాడైపోయిన ఎలక్ట్రానిక్ పరికరాలను పారవేయకపోతే కాలుష్యానికి దోహదం చేస్తాయన్నారు . హానికరమైన పర్యావరణ ప్రభావాలను తగ్గించడానికి మరియు విలువైన వనరులను తిరిగి పొందడానికి శాస్త్రీయ పద్ధతుల ద్వారా ఇవ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం చాలా అవసరమన్నారు. పాత ఎలక్ట్రానిక్ వస్తువులను పునర్వినియోగం చేసేలా అధీకృత ఇవ్యర్థాల రీసైక్లింగ్ కేంద్రాలకు తరలించాలన్నారు. ఇ వ్యర్థాలతో నేల, నీరు, వాయు కాలుష్యాలు ఏర్పడతాయన్నారు. ప్రమాదకర పదార్థాలు భూగర్భ జలాల్లోకి చేరి, త్రాగు నీటి, సాగునీటి వనరులను కలుషితం చేస్తాయన్నారు. ఇవ్యర్థాల ఫలితాలు దానిని నిర్వహించే విధానంపై ఆధారపడి ఉంటాయని , సరిగా పారవేయకపోతే కాలుష్యంతో అనారోగ్య సమస్యలతో ఆర్థిక నష్టాలు కలుగుతుందన్నారు.

## నగరపాలక సంస్థ చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోండి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 7 ,ప్రభాతవార్త:** వేసవి జాగ్రత్త చర్యల్లో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా 13 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూర్యతేజ సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. కమిషనర్ మాట్లా డుతూ వేసవి కాలం తీవ్రమైన ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రజలంతా జాగ్రత్తలు తీసుకోవాలని సూ చించారు. మధ్యాహ్న సమ యాల్లో అత్యవసర సమయాల్లో మాత్రమే ఆరుబయట సంచరించాలని, గొడుగు, టోపీ, కళ్ళ జోడు తదితర వస్తువులను తప్పకుండా వినియోగించాలని తెలిపారు. నగర వ్యాప్తంగా రోడ్లపై నిరుపయోగ స్థితిలో వదిలేసి ఉన్న 113 వాహనాలను ఇప్పటివరకు గుర్తించి, వాటి యజమానులకు తెలియజేసామని వివరించారు. స్పందించని వారి వాహనాలను ట్రాఫిక్ పోలీసుల వారి సహాయంతో స్వాధీనం చేసుకుని నగరంలో గుర్తించిన 4 ప్రాంతాల్లో డంప్ చేస్తున్నామని, వీలున్నంత త్వరగా వేలం నిర్వహించి తరలించే స్తామని కమిషనర్ తెలిపారు. పొదలకూరు రోడ్డు ప్రాంతంలో రోడ్డు ఆక్రమణలను తొలగిస్తున్నామని, అన్ని ప్రాంతాల్లో ప్రజలే స్వచ్ఛందంగా వారి ఆక్రమణలను తొలగించుకోవాలని సూచించారు. రోడ్డు ఆక్రమణలను అన్ని ప్రాంతాల్లో చేపట్టనున్నామని, ప్రజలంతా సహకరించాలని కమిషనర్ స్పష్టం చేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లనుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దేశించిన గడువులోపు పరిష్కారం అందించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ -06, హౌసింగ్ - 12, టౌన్ ప్లానింగ్- 14, రెవెన్యూ - 08, అకౌంట్స్-03, ఆపోస్-5, ఎస్టాబ్లిష్మెంట్-4, మొత్తం 52 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ. శేషగిరిరావు, రహంతు జానీ, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించండి -ఈ.ఈ. శేషగిరి రావు





**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లో తాగునీటి కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో వారాంతపు సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ ఈ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని గృహాలకు తాగునీటి కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పన్నుపరిధిలోకి రాకుండా అక్రమంగా వాడుతున్న కుళాయిలను గుర్తించి పన్నుల పరిధిలోకి నమోదు చేయాలని సూచించారు. సచి వాలయాల పరిధిలో అనధికార కుళాయి కనెక్షన్లను గుర్తించి వాటిని క్రమబద్ధీకరించడంలో అమెనిటీస్ కార్యదర్శులు బాధ్యత వహించాలని సూచించారు. సర్వేల ద్వారా గుర్తించిన అనధికార కనెక్షన్ల యజ మానులకు నోటీసులు జారీచేసి,పన్నుల వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. సచివాలయాల పరిధిలో తాగునీటి సరఫరా పైపులైన్ల లీకేజీ వివరాలను వార్డు అమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు సంయుక్తంగా సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు.పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో అన్నిడివిజన్లకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం జోనల్ సిస్టమ్ ప్రకారం తాగునీటి సరఫరా జరిగేటట్లు పర్యవేక్షించాలని సూచించారు. పబ్లిక్ హెల్త్ ఈ.ఈ. గిరిధర్,నగరపాలక సంస్థ ఈ.ఈ.లు శ్రీనివాసరావు, డి.ఈలు రఘు రాం, ప్రసాద్, సుధేష్ణ, ఏ.ఈ.లు, వార్డు సచివాలయనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే

### కోవూరు నియోజకవర్గం నుంచి రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ



**కోవూరు,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** ఎమ్మెల్యేకి కోవూరు రైతాంగ అభినందనలు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం 75 వేల టన్నులు ధాన్యం సేకరిస్తే ఒక కోవూరు నియోజకవర్గం నుంచే 30 టన్నులు ధాన్య సేకరణ. నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి నివాసం రైతు సోదరులతో కోలాహలంగా మారింది. విడవలూరు మండల రైతులు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు. ఎన్నికలప్పుడు అన్నదాతలను ఆదుకుంటామని చెప్పిన హామీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నిలబెట్టుకున్నారని రైతులు తెలిపారు. గతంలో లారీల కొరత, ఖాళీ గోనె సంచులు దొరకక అన్నదాతలు అల్లాడే వారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ సంవత్సరం ఎలాంటి ఇబ్బందులు రాలేదన్నారు. ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేసి క్షేత్రస్థాయి పరిస్థితి వివరించాక అధికారుల తీరులో మార్పు వచ్చిందాన్నారు. ఒక్క విడవలూరు మండలానికే జాయింట్ కలెక్టర్ 3 సార్లు వచ్చారన్నారు. జిల్లా వ్యాప్తంగా 75 వేల టన్నులు ధాన్యసేకరణ జరిగితే ఒక్క కోవూరు నియోజ కవర్గంలోనే 30 వేల టన్నులకు పైగా ధాన్య సేకరణ చేసిం అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. విడవలూరు మండలంలో 11 వేల 244 టన్నులు ధాన్య సేకరణ గతంలో ఎన్నడూ జరగలేదని సంతోషం వ్యక్తం చేశారు. మాతూరు శ్రీనివాసులురెడ్డి, బెజవాడగోవర్ధన్‌రెడ్డి, గున పాటి వరదారెడ్డి, కొప్పర్తి హరనాధ్, చంద్రమోహన్, అలగానిపాడు సర్పంచ్ శీనయ్య, చరణ్, పోలిరెడ్డి అశోక్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా వైస్ చైర్మన్, వైస్ చైర్‌పర్సన్ల ప్రమాణస్వీకారం



**బుచ్చి ఏప్రిల్ 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ వైస్ చైర్మన్ల ప్రమాణస్వీకారం చైర్‌ప ర్సన్ మోర్ల సుప్రజా అద్యక్షతన నిర్వ హించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదులుగా కోవూరు నియోజకవర్గం శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. కమిషనర్ బాలకృష్ణా కౌన్సిలర్ య రటపల్లి శివకుమార్‌రెడ్డిని,పఠాన్‌నస్రీన్‌ని వైస్ చైర్మన్లుగా ప్రమాణ స్వీకారంచేయించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్లు ఎన్నికైన యరపల్లి శివకుమార్‌రెడ్డి, పఠాన్ నస్రీన్ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజాకు, కౌన్సిలర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు అందరు సమైక్యంగా నగర పంచాయితీ అభివృద్దికి కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో భాగంగా నూతనంగా వైస్ చైర్‌పర్సన్లు,వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన వారికి నేతలు శాలు వాలు కప్పి పూల మాలలు వేసి సత్కరించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు జూగుంట కళ్యాణ్, బెల్లం మల్లారెడ్డి, తాళ్ళ వైష్ణవి, కో ఆప్షన్ మెంబర్ దస్తగిరి, అందెప్రత్యూషా, శ్రీదేవి, పుట్టా లక్ష్మీకాంతమ్మ, కో ఆప్షన్ మెంబర్ షేక్ ఇర్షాద్, రహమత్, రాచూరు సత్యనారాయణ, చీర్ల ప్రసాద్ యాదవ్ పలువురు టిడిపి నాయకులు వారిని సత్కరించారు.బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు, జనసేన నాయకులు మాదవ్, టిడిపినాయకులు జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, మండలపార్టీ అద్యక్షులుఎం.వి శేషయ్య ,బత్తల హరి కృష్ణా, టంగుటూరు మల్లికార్జునరెడ్డి ,మోర్ల మురళీ,తాళ్ళ నరసింహస్వామి, పఠాన్ మహబూ భాషా ప్రమాణస్వీకారం చేసిన నూతన వైస్ చైర్మన్లను శాలువాలు కప్పి పూలమాల వేసి సన్మానించారు.









## వైసిపి కౌన్సిలర్లు అంటే చిన్నచూపా !

## కౌన్సిల్ సమావేశం బాయికాట్ చేసిన వైసిపి కౌన్సిలర్లు



**బుచ్చి ఏప్రిల్ 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో జరిగిన కౌన్సిల్ సమావేశాన్ని వైసిపి కౌన్సిలర్లు బాయికట్ చేశారు.వైసిపి కౌన్సిలర్లు షేక్ షాహుల్, బిట్రగుంట ప్రమీలమ్మ, షేక్ షకిలాబేగం,యానాదిరెడ్డి,కంటా అనంతమ్మ సమావేశాన్ని బాయికట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అదికార పార్టీ చైర్‌పర్సన్ ,కౌన్సిలర్లు తమను చిన్న చూపు చూశారని ఆరోపించారు. నగర పాలక పంచాయితీకి నిధులు వస్తే పార్టీలకు అతీతంగా కౌన్సిలర్లుందరికి సమానంగా ఇవ్వాల్సింది బోయి అదికార పార్టీ కౌన్సిలర్లకు ఒక విధంగా,వైసిపి పార్టీ కౌన్సిలర్లకు మరొక విధంగా ఏలా ఇస్తారని వారు ప్రశ్నించారు. అలాగే 5 వవార్డులో,7 వవార్డులో ఎమ్మెల్యే పర్యటిస్తే కనీసం సమాచారం కూడా లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మేము ప్రజా ప్రతినిదులం కామా అని వారు ప్రశ్నించారు. అన్ని రోజులు మీరే అదికారంలో వుంటారని అనుకోవద్దని వారు హెచ్చరించారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం



**కోవూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీలో వెలసి ఉన్న శ్రీ కోదండ సీతారామ స్వామి దేవస్థానంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా సోమవారం సీతారాముల కళ్యాణ కార్యక్రమాన్ని కడుకమనీయంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగమ పండితులు పరాంకుశం శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ కార్యక్రమాన్ని కడు కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సీతారాముల కళ్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కళ్యాణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పాదర్తి సుబ్రహ్మణ్యం రెడ్డి, పద్మావతి, నాగిరెడ్డి సునీల్‌కుమార్‌రెడ్డి, చైతన్యలక్ష్మి దంపతులు వ్యవహరించారు. భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం



**కోవూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వేంచేసి ఉన్న సీతాలక్ష్మణ హనుమత్ సమేత కోదండ రామ స్వామికి శ్రీరామనవమి మహోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా నిర్వహించారు. ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రదాన అర్చకులు నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలో అభిషేకం, పూజా కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలచే సామూహిక విష్ణుసహస్ర నామార్చన కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమానికి ఉభయకర్తలుగా అమర్తులూరు వెంకటేశ్వర్లు, శాంతమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు సీహెచ్ వెంకటసుబ్బయ్య, కార్యదర్శి రమేష్‌బాబు, కోశాధికారి రమేష్‌బాబు, భక్తులు ఉన్నారు.

## అపోలో వైద్యశాల సహకారంతో ఉచిత వైద్యశిబిరం



**కావలిరూరల్, ఏప్రిల్ 7 ప్రభా తవార్త** నెల్లూరు అపోలో వైద్యశాల సహకారంతో కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రజావైద్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ యన్ .ప్రభాకర్‌నాయుడు పర్యవేక్షణలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సంద ర్భంగా సోమవారం కావలి ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యాలయంనందు ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్యశిబిరంనందు 150 మందికి అపోలో హాస్పిటల్ కిడ్నీ వైద్యనిపుణులు డాక్టర్ బి.మస్తాన్‌వలి, గుండెవ్యాధి వైద్యనిపుణులు డాక్టర్ షర్మిలినౌషీన్, జీర్ణకోశ వైద్యనిపుణులు డాక్టర్ సతీష్ పగడాల వైద్యసేవలు అందించడం జరిగింది. ఈ వైద్యశిబిరంనందు ఉచిత సలహాలు అందచేసి, ఉచిత పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగింది. అనంతరం కావలి తాలూకా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డాక్టర్ యన్ ప్రభాకర్‌నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కార్పొరేట్ వైద్యాన్ని కావలి, పరిసరప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్యాన్ని అందించాలని నెల్లూరు అపోలో వైద్యశాల నుండి అనుభవజ్ఞులైన వైద్యులచేత ఈ ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని తెలియచేశారు. గతంలో ఇప్పటివరకు 135కు పైగా మెగా ఉచిత వైద్యశిబిరాలను కార్పొరేట్ వైద్యశాలల ఆధ్వర్యంలో ఏర్పాటుచేయడం జరిగిందని తెలియచేశారు. ఒక్క వైద్యశిబిరంలో దాదాపు 500 నుండి 1000 మందికి పైగా ఉచిత వైద్యసేవలు అందించడం జరిగిందని తెలియచేశారు. ఈ వైద్యశిబిరాలలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయడమే కాకుండా భోజనవసతి కూడా కల్పించడం జరిగిందని తెలియచేశారు. నా కొనఊపిరి ఉన్నంతవరకు పేదప్రజలకు వైద్యసేవలు అందిస్తూనే ఉంటానని తెలియచేశారు. అపోలో వైద్యులు విలువైన సమయాన్ని కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియచేశారు. కావలి పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య ఉచిత వైద్యశిబిరానికి విచ్చేసిన డాక్టర్లకు పూలబొకెలు అందచేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్.హాలీమౌలాలి, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి జలజనాభయ్య, కోశాధికారి ఏవూరు వెంకయ్య, వైవి నాగేశ్వరరావు, తదితర కార్యవర్గ సభ్యులు, అపోలో వైద్యశాల పిఆర్ఓ మాధవ, వారి సిబ్బంది, డాక్టర్ ప్రభాకర్‌నాయుడు వైద్యశాల పిఆర్ఓ అక్కిలిగుంట ఆనంద్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదులు అందుకున్న అధికారులు

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పి జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశం మందిరంలో సోమవారం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 100 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని అదనపు ఎస్పీ సిహెచ్ సౌజన్య స్పష్టం చేశారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో టౌన్ డిఎస్పి సింధు ప్రియ , లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోరిన కోర్కెలు తీర్చే శ్రీ చెన్నకేశవస్వామి



- నేటి నుండి తొమ్మిది రోజులు పాటు బ్రహ్మోత్సవాలు
- ముమ్మరంగా ఏర్పాట్లు



**వింజమూరు, ఏప్రిల్ 7,ప్రభాతవార్త** వింజమూరుపట్టణంలోని యర్రబల్లి పాలెం ఆశ్రిత వత్సలుడు స్వయంభు విష్ణుమూర్తి ప్రతిరూపమై వెలిసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్స వాలు నేడు మంగళవారం నుండి తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వ హించనున్నారు. స్వామివారి ఉత్సవాలను పురష్కరించుకుని ఆలయాన్ని రంగు రంగులతో ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలకు పరిసర ప్రాంతాలతో పాటు బయట ప్రాంతాలలో స్థిరపడిన వారు పెద్ద ఎత్తున వింజమూరు పట్టణానికి విచ్చేస్తున్న నేపధ్యంలో అందుకు అనుగుణంగా ఆలయ వ్యవస్థాపకులు, ధర్మకర్తలు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను చేపడుతున్నారు.

**ఆలయ చరిత్ర:** చెన్నకేశవస్వామి ఆలయానికి పురాతన చరిత్ర ఉంది. 11వ శతాబ్దంలో శ్రీ రామానుజ చార్యుల ఆగమనం సందర్భంగా ఎంతో మహిళ కలిగిన శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయాన్ని యర్రబల్లిపాలెం 1816లో ఆలయ నిర్మాణాన్ని చేపట్టి 1826లో గర్భాలయం ప్రహరి గోపురం నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తుంది. గణపం వంశీయులు తమ ఆస్తుల్లో ఐదో వంతు ఆలయానికి కేటాయించినట్లు పెద్దలు చెబుతున్నారు. ఆలయాన్ని భగవత్ ఆరాధస్తుడైన ఒక స్వామి సందర్శించి దర్శనానంతరం ఆ స్వామివారి తీర్థం సేవించాక చేతులను శుద్ధి చేసుకున్నారు. ఈ విషయాన్ని ఆలయ నిర్మాణ కర్తలు 1821లో విజయవాడ కనకదుర్గ ఆశ్రమంలో చక్రపాణి స్వామి దృష్టికి తీసుకెళ్లారు. ఇది విష్ణు ఆలయం కనుక ఆలయానికి సంప్రోక్షణ పుణ్యాహవచన వంటి కార్యక్రమాలు పూర్తి చేయాలని అప్పట్లోసూచించారు. ఆమేరకు 1924లో ఒనమలై జీయ్యంగారు సపరివారంతో వింజమూరుకు విచ్చేసిన దేవస్థానంలో అఖండ దీపం వెలిగించి సంప్రోక్షణ పుణ్యాహవచన కార్యక్రమాలను పూర్తిచేశారు. అప్పటి నుంచి 1985 వరకు ఆలయ భూముల ద్వారా వచ్చే కవులతో జీయ్యంగారు ఆజ్ఞల మేరకు ఆలయంలో పూజలు నిర్వహించేవారు. 1986లో ప్రభుత్వం తరుపున కార్యనిర్వహణ అధికారిణి నియమించారు. ఆలయ ప్రాంగణంలో 2003లో నూతనంగా వినాయక స్వామి గుడిని నిర్మించారు. 2003లో నూతనంగా వినాయక స్వామి గుడిని నిర్మించారు. 1924లో చెన్నకేశవస్వామి రథం52 అడుగుల ఎత్తున తయారు చేశారు. ఆ రథం 1974లో కాలిపోవడంతో నూతన రథాన్ని చేయించారు. ఇది 24 అడుగుల ఎత్తులో అత్యంత సుందరంగా రూపుదిద్దుకుంది. కాలక్రమేనా రథచక్రాలు శిథిలం అవుతున్న విషయాన్ని గమణించిన పెద్దలు ఈ విషయాన్ని అప్పటి ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి రూ.50వేలను అందజేశారు. చంద్రశేఖర్‌రెడ్డి అందించిన నగదుతో నూతన రథచక్రాలను ప్రత్యేకంగా తయారు చేయించి అమర్చారు. గణపం రామానుజుల రెడ్డి చటారి రెడ్డిలు ఆలయ అభివృద్దికి ఎంతగానో కృషి చేశారు. ప్రస్తుతం వారి వంశీయులు గణపం సుదర్శన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డిలు ఆలయ అభివృద్దికి భక్తుల సౌకర్యాలకు ఎలాంటిలోటు లేకుండా అన్నివిధాలుగా కృషి చేస్తున్నారు.

**బ్రహ్మోత్సవ కార్యక్రమం వివరాలు:** 8వ తేదీ మంగళవారం అంకుర్పాణ ఉభయకర్తలు కి.శే యేల్చూరి పాండు రంగమన్నారు స్వామి కుటుంబీకులు 9వ తేదీ బుధవారం ధ్వజారోహణ(శేష సాయి) రాతి కోట తిరుమలయ్య, సుజాత, రాతికోట కళ్యాణ్, హేమలత కుటుంబీకులు. 10వ తేదీ గురువారం పొన్నమాను సేవ ఉభయకర్తలు వింజమూరు, కొత్తూరు భక్త హనుమంత సేవ ఉభయకర్తలు భక్త బృందం 12వ తేదీన గరుడ సేవ నడియూరు భక్తులు 13వ తేదీన రథోత్సవం ఉభయకర్తలుగా కి.శే మునగాల వెంకటరత్నంశెట్టి జ్ఞాపకార్ధం నాలం సురేష్, సృజన కుటుంబ సభ్యులు సుశాంత్ ప్రణీత్‌రమణ, 15వ తేదీన వసంతోత్సవం(పారువేట) ఉభయకర్తలుగా వెలుగోటి నరసమ్మ తిరుపాల్ నాయుడు వారి కుటుంబ సభ్యులు, 16వ తేదీన ఏకాంత సేవ ఉభ యకర్తలు మాదాల రామ్మోహన్ మాధురి దంపతులు వ్యవహారించనున్నారు.



**బ్రహ్మోత్స వాలవివరాలు:** గణపం సుదర్శన్‌రెడ్డి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా స్వామివారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి పునీతులు కాగలరని ఆయనకోరారు.అలాగే బ్రహ్మోత్సవాలకు విద్యుత్ అలంకరణకు సహ కరించిన దమాయి చరిత జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శ్రీనివాసులు లక్ష్మీకుమారి హైదరాబాద్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.